హైదరాబాద్ వార్త



టార్గెట్ ప్రాపర్టీ ట్యాక్స్!



- -ఆదాయ వనరులపై ట్రై కార్పొరేషన్ల నజర్
- -టాక్స్‌వసూలు వేగవంతం జరిగేలా చర్యలు
- -కొత్తచట్టంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు
- -క్యూర్ చట్టంతో రెంటల్ వ్యాల్యూకి స్వస్తి
- -క్యాపిటల్ వ్యాల్యూ లెక్కించి వసూలు



హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ఆదాయ వనరుల్లో ముఖ్యమైన ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్ పై ఫోకస్ పెట్టాయి. ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇంకా కేవలం నాలుగున్నర నెలల గడువు మాత్రమే ఉండటంతో ఈ సారి అధికారులు కాస్త ముందు నుంచే ట్యాక్స్ కలెక్షన్ పై దృష్టి సారించారు. ముఖ్యంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన జీహెచ్ఎంసీ ఆర్థిక సంవత్సరం చివరి మాసమైన వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరు కల్లా సుమారు రూ. 1244 కోట్లను కలెక్షన్ చేసుకోవాలని టార్గెట్ గా పెట్టుకుంది. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లోని నవంబర్ మాసంలో నే కోర్ అర్బన్ రీజియన్ లోని 27 పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయటం, వీలినం చేసిన వెంటనే గత ఫిబ్రవరి 11వ తేదీ కల్లా విస్తరించిన జీహెచ్ఎంసీని మళ్లీ మూడు కార్పొరేషన్లుగా విభజించటం జరిగిపోయినా, గత ఆర్థిక సంవత్సరం జీహెచ్ఎంసీ రూ. 1100 కోట్లు టార్గెట్‌గా పెట్టుకుంటే చివరి నిమిషం వరకు మొత్తం రూ. 974 కోట్ల వరకు ట్యాక్స్ వసూలు చేసింది. అలాగే కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రూ.1100 కోట్లను వసూలు చేసుకోగా, మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ రూ. 654 కోట్లు ఇలా క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లు మొత్తం రూ. 2800 కోట్ల వరకు వసూలు జరిగాయి. ముఖ్యంగా మూడు కార్పొరేషన్లలో ఈ సారి ఎక్కువ నిర్మాణాలు సైబరాబాద్‌లో రావటంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ సారి రూ. 1300 కోట్లను వసూలు చేసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో ఇప్పటి వరకు రూ.674 కోట్లు వసూలు కాగా, సైబరాబాద్‌లో రోజుకి దాదాపు రూ. 30 కోట్ల నుంచి రూ. 40 కోట్ల వరకు వసూలవుతుండగా, మల్కాజ్ గిరిలో కూడా రోజుకు సుమారు రూ. 30 కోట్ల వరకు వసూలవుతున్నట్లు సమాచారం.

రెంటల్ వ్యాల్యూకి స్వస్తి..క్యాపిటల్ వ్యాల్యూ లెక్కింపు

పాత జీహెచ్ఎంసీ పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్‌ను రెంటల్ వ్యాల్యు ఆధారంగా వర్తింపజేసి వసూలు చేసే వారు. కానీ ఈ సారి మూడు కార్పొరేషన్ల పరిధిలో క్యూర్ చట్టాన్ని వర్తింపజేసి పన్ను వసూలు చేయాలని ఉన్నతాధికారులు ట్యాక్స్ సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా గత సంవత్సరం జీహెచ్ఎంసీలో విలీనం చేసిన 27 పట్టణ స్థానిక సంస్థల్లో ట్యాక్స్ వసూలుకు అనుసరించిన క్యాపిటల్ వ్యాల్యు ఆధారంగానే మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రాపర్టీ ట్యాక్స్ వసూలుకు సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ఈ విషయంపై తొలుత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త చట్టం ప్రకారం ట్యాక్స్ ఎలా వసూలు చేయాలన్న విషయంపై ట్యాక్స్ సిబ్బందికి ఒక రోజు శిక్షణ శిబిరాన్ని కూడా నిర్వహించింది. సైబరాబాద్ లో అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన బహుళ జాతి కంపెనీలు, ఐటీ కారిడార్‌లో ఎక్కువ శాతం కమర్షియల్ కార్యకలాపాలు కొనసాగించే వ్యాపార సముదాయాలు, ఐటీ సంస్థలుండటం, పైగా ఈ సారి రెంటల్ వ్యాల్యూ కాకుండా క్యాపిటల్ వ్యాల్యును అమలు చేయటంతో గతంలో కన్నా ఎక్కువ ట్యాక్స్ వసూలవుతుందని అధికారులు అంఛనాలేస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో కూడా క్యాపిటల్ వ్యాల్యు విధానాన్ని అమలు చేస్తున్నందున, ఈ సారి గతంలో కంటే మరింత ఎక్కువ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు కావచ్చునని అధికారులు భావిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్లు నిర్ణయించే భూమి రేట్ల ప్రకారం ప్రాపర్టీ ట్యాక్స్, మ్యుటేషన్ ఛార్జీలను వర్తింపజేనున్నందున క్యూర్ సిటీలోని మూడు కార్పొరేషన్లకు అత్యధికంగా ట్యాక్స్ వసూలయ్యే అవకాశాలున్నాయి.

విద్యతోనే పేదరికంపై విజయం..

ప్రపంచస్థాయి నైపుణ్యాలు అందించాలి
-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

కొంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

పేదింటి ఆడబిడ్డల ఉన్నత విద్యకు అండగా నిలుస్తూ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) చేపట్టిన సామాజిక బాధ్యత కార్యక్రమం అభినందనీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. హెచ్ఏఎల్ సీఎ స్ఆర్ నిధులతో బాచుపల్లిలో నిర్మించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికం ప్రతిభకు ఏమాత్రం అడ్డంకి కాకూడదని, నాణ్యమైన విద్యతోనే పేద కుటుంబాల జీవితాల్లో శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. బాలికలకు ఉన్నత విద్య అందించడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విద్యాసంస్థ ద్వారా సుమారు 760 మంది బాలికలకు ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా డేటా సైన్స్, బిజినెస్ అనలిటిక్స్ వంటి ఆధునిక కోర్సులతో పాటు కోడింగ్, డిజిటల్ నైపుణ్యాల్లో విద్యార్థినులకు శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి గుగులోతు రవి, ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు ఖర్చు చేస్తోందన్నారు. గురుకుల విద్యార్థిని మాలావత్ పూర్ణ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం దేశవ్యాప్తంగా గురుకుల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాలికల విద్యాభివృద్ధికి హెచ్ఏఎల్ అందించిన సహకారాన్ని అభినందించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ పేదరికం నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ క్యాబినెట్ హోదాకు ఎదగడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థినులు ఉన్నత స్థానాలకు చేరుకుని దేశ, సమాజ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. హెచ్ఏఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. రవి మాట్లాడుతూ పేద విద్యార్థినుల విద్యాభివృద్ధికి భవన నిర్మాణంలో భాగస్వాములు కావడం తమ సంస్థకు గర్వకారణమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉత్తమ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్య జీవితానికి అందించే అత్యంత విలువైన, శాశ్వతమైన సంపద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ డైరెక్టర్ (హెచ్ఆర్) డాక్టర్ ఎం.జి. బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ (ఫైనాన్స్, సీఎఫ్ఓ) డాక్టర్ బరేన్య సేనాపతి, డైరెక్టర్ (ఇంజినీరింగ్ అండ్ ఆర్అండ్‌డీ) అజయ్‌కుమార్ శ్రీవాస్తవ, డైరెక్టర్ (ఆపరేషన్స్) పి.బి. రంగారావు, జీఎం (హెచ్ఆర్) ఎస్.ఎస్. చాందేల్, ఏవీ మురళీకృష్ణ, ఉమా ఎన్.రావు, చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్సీ అభివృద్ధి శాఖ వీసీ, ఎండీ మల్లయ్య భట్టు, మంత్రి ఓఎస్డీ వై.జె. విజయ్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, జాయింట్ సెక్రటరీ సక్రునాయక్, హెచ్ఏఎల్, గురుకుల సంస్థల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో ఘనంగా బాలల దినోత్సవం

సికింద్రాబాద్, నవంబర్ 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి, పీడియాట్రిక్ సర్జరీ (చిన్నపిల్లల శస్త్రచికిత్స) విభాగం ఆధ్వర్యంలో నేడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గాంధీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఇందిర విచ్చేశారు. అందంగా అలంకరించిన వార్డులో చిన్నారుల ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, కేక్ కటింగ్ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. వార్డులో చికిత్స పొందుతున్న పిల్లలతో పాటు అవుట్ పేషెంట్ చిన్నారులందరికీ బహుమతులు, ఆటబొమ్మలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. చిన్నారులు త్వరగా కోలుకోవడానికి వైద్యంతో పాటు ప్రేమపూర్వక ఆదరణ, ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పిల్లల పట్ల కరుణ, ప్రేమతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించడానికి తమ విభాగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి (హెచ్ఓడీ), ప్రొఫెసర్ డాక్టర్ కె. నాగార్జున నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ, రెసిడెంట్ వైద్యులు డాక్టర్ ఆశ్రిత్, డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ హబీబా, డాక్టర్ సాజిద్, డాక్టర్ పవన్ సాయిలతో పాటు సిస్టర్ సూర్య కాంతమ్మ ఆధ్వర్యంలోని నర్సింగ్ బృందం పాల్గొన్నారు.



చిల్డ్రన్స్ డే వేడుకల్లో పాల్గొన్న గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, ఇతర వైద్యులు

విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించాలి

అధికారులకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా తో కలిసి బోరబండలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలను సందర్శించి, అక్కడి మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా కళాశాల హాస్టల్ గదులు, వసతి, డార్మిటరీలు, గ్రంథాలయం, భోజనశాల, వంటశాల, తాగునీటి సరఫరా, నీటి నిల్వ సదుపాయాలు, విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, గాలి, వెలుతురు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఏర్పాట్లపై ఆరా తీశారు. భవనాల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ ఎక్కడెక్కడ మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాల్సి ఉందో పరిశీలించారు. ఇప్పటికే మంజూరైన పనులు, వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే వేగవంతం చేయాలని ఆదేశించారు. సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కళాశాల ప్రాంగణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రాంగణమంతా తగినంత వెలుతురు ఉండేలా వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, పచ్చదనం పెంపొందించడం, ల్యాండ్‌స్కేపింగ్, పరిసరాల సుందరీకరణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన పఠన వాతావరణం కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యాధునిక గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని, భోజనశాలను ఆధునీకరించి కొత్త కట్లరీ, అవసరమైన ఇతర సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని క్రీడల్లో ప్రోత్సహించేందుకు అవసరమైన క్రీడా మైదానాలు, ఇతర క్రీడా సదుపాయాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కళాశాల ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిధులతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను కూడా సమీకరించాలని సూచించారు. ఇందుకోసం జీహెచ్ఎంసీ కమిషనర్, హెచ్ఎండీఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పనిచేసి వివిధ సంస్థల నుంచి సీఎస్ఆర్ సహకారం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జితేందర్ రెడ్డి, ఖైరతాబాద్ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ షఫీ మియా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనితా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, నాట్కో సీఎస్ఆర్ ప్రతినిధులు సురేష్, వంశీ, కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



బోరబండలోని గురుకుల కాలేజీలో పర్యటిస్తున్న యోగితా రాణా, కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు

గోడకు కన్నం వేసి... మొబైల్ షాప్‌లో చోరీ

ఎల్.బి.నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త: గోడకు కన్నం వేసి మొబైల్ షాప్‌లో చోరీకి పాల్పడ్డారు. లోపలికి ప్రవేశించిన దింగలు సుమారు రూ.2 లక్షల విలువైన మొబైల్ ఫోన్లను దింగిలించారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఓ మొబైల్ షాప్‌లో శుక్రవారం రాత్రి దింగలు చోరీకి పాల్పడ్డారు. షాప్ యజమాని చింతకాయల సాయికి చెందిన దుకాణం వెనుక గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన దింగలు, షాపులోని మొబైల్ ఫోన్లు, వివిధ రకాల యాక్సెసరీస్‌ను అపహరించారు. సుమారు రూ.2 లక్షల విలువైన సొత్తును ఎత్తుకెళ్లినట్లు యజమాని ఫిర్యాదులో తెలిపారు. షాప్ లోనే వస్తువులను పూర్తిగా చిందరవందరగా పడేశారు. అంతేకాకుండా, చోరీ దృశ్యాలు రికార్డు కాకుండా సీసీ కెమెరాల వైర్లను కత్తిరించి, వాటి డీవీఆర్‌ను సైతం తీసుకెళ్లారు. చోరీ విషయాన్ని గుర్తించిన షాప్ యజమాని చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దింగల ఆచూకీ కోసం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

అప్పుల బాధతో దొంగతనాల బాట

-ఇద్దరు యువకుల అరెస్ట్..10 వాహనాలు స్వాధీనం



అత్తాపూర్ నవంబరు14 ,ప్రభాతవార్త : తీసుకున్న అప్పును చెల్లించేందుకు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేసి మొత్తం 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఇందుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో ఏసిపి శ్రీనివాస్,సిఐ వెంకటేష్‌లతో కలిసి డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు.. ఈ నెల 13న ఉప్పర్‌పల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ సమీపంలో నక్క శ్రీని వాస్ యాదవ్‌కు చెందిన యమహా ఆర్ఎక్స్ 135 ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదుతో రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు బండ్లగూడ జాగీర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టాగా చోరీకి గురైన వాహనంతో వెళ్తున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు బిల్లకంటి ప్రశాంత్‌రావు అలియాస్ బంటి, రాచర్ల అఖిల్‌గా గుర్తించారు. విచారణలో యమహా ఆర్ఎక్స్ 135తో పాటు పలు ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించారు. వీరిద్దరూ విద్యార్థులు. స్నేహితులుగా కలిసి తిరిగేవారు. ఐదు చోరీ కేసుల్లో నిందితుల ప్రావిచారణలో భాగంగా సుజుకి యాక్సెస్ 125, రాయల్ ఎన్‌ఫీల్డ్, యమహా ఆర్ఎక్స్ 100, కేటీఎం 200 డ్యూక్, యమహా ఆర్ఎక్స్ 135 వాహనాల చోరీలకు సంబంధించిన ఐదు కేసుల్లో తమ ప్రమేయాన్ని అంగీకరించారు.

దొంగతనాలకు కారణం అప్పులే!

నిందితుల్లో ఒకరు ప్రమాదంలో దెబ్బతిన్న స్నేహితుడి పల్సర్ ఎన్ఎస్ 200 వాహనం మరమ్మతుల కోసం సుమారు రూ.70 వేల అప్పు తీసుకున్నాడు. వివిధ పనులు చేసినప్పటికీ తక్కువ ఆదాయం కారణంగా అప్పు తీర్చలేకపోయాడు. మరోవైపు వ్యక్తిగత ఖర్చులకు డబ్బులు అవసరం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగతనాల కేసులను ఛేదించి వాహనాలను స్వాధీనం చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసు బృందాన్ని డీసీపీ అభినందించారు.

రెండు చెరువులను కాపాడిన హైడ్రా

చుట్టూ ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు చెక్



చెరువుచుట్టూ ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: చెరువుల ఆక్రమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే హైడ్రా స్పందిస్తోంది. ఇప్పటికే పలు చెరువులకు ఫెన్సింగ్ వేసిన హైడ్రా శనివారం మరో రెండు చెరువులకు రక్షణ కల్పించింది. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి విలేజ్‌లో 3.11 గొల్లవాని కుంటను హైడ్రా కాపాడింది. ఈ చెరువులో మట్టి పోసి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసింది. చెరువు భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఇదే జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం, దేవేందర్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న చింతల చెరువు భూములు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా కాపాడింది. మొత్తం 27 ఎకరాల చెరువుండగా.. సర్వే నంబర్ 329లో గతంలో ఆక్రమణలను కూల్చినప్పటికీ మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. కొందరు వ్యక్తులు చెరువు భూమిలో తాత్కాలిక షెడ్డులు వేసి ఆక్రమణలకు పాల్పడినట్టు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చెరువుకు చెందిన 9 ఎకరాల భూమిని కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. చెరువు భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.

డిమాండ్లను అమలు చేయకపోతే నిరవధికంగా సమ్మె



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా. చిత్రంలో ఎ.పార్వతి తదితరులు

సైఫాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళన కార్యక్రమాలు శనివారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. నేడు కింగ్‌కోఠిలోని జిల్లా ఆసుపత్రి వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.పార్వతి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు వేతనం చెల్లించాలని కాంట్రాక్ట్ చట్టం ప్రకారం 23 లీవులు అమలు చేయాలని, బోనస్, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 28న నిరవధికంగా సమ్మె కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు లక్ష్మి, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన కోటి దీపోత్సవం



కోటి దీపోత్సవం సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

ముషీరాబాద్ నవంబర్ 14 (ప్రభాతవార్త) : కార్తీక మాసపు పవిత్రతను నలుదిశలా చాటుతూ భక్తులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అతిపెద్ద ఆధ్యాత్మిక మహోత్సవం కోటి దినోత్సవం శనివారం ఎన్టీఆర్ స్టేడియం వేదికగా అత్యంత వైభవంగా ప్రారంభం అయింది. కార్తీక శుద్ధ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తొలిరోజు వేడుకల్లో ప్రదోషకాల అభిషేకం, సహస్రలింగానికి అష్టోత్తర శత శంఖాభిషేకం, భక్తులు స్వయంగా ఆచరించే కోటి మల్లెల అర్చన, కాళేశ్వరం శ్రీ ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం వంటి విశేష ఘట్టాలతో పాటు పుష్పగిరి మహాసంస్థానానికి చెందిన పూజ్యశ్రీ విద్యాశంకరభారతి మహాస్వామీజీ అనుగ్రహ భాషణం చేసారు. అనంతరం బ్రహ్మశ్రీ నోరి నారాయణ మూర్తి ప్రవచనాలు చేసారు. ప్రత్యేక పూజల్లో భాగంగా కాశీ స్ఫటికలింగానికి అష్టోత్తర శత శంఖాభిషేకం, కోటిమల్లెల అర్చన, అలాగే భక్తులచే శివలింగాలకు కోటిమల్లెల అర్చన కార్యక్రమం, కాళేశ్వరం శ్రీ ముక్తేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

- -పేట్ బషీరాబాద్‌లో కబ్జాదారులకు చెక్.
- -ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు
- -వార్తా కథనానికి స్పందన..



ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

పేట్ బషీరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రభుత్వ భూముల ఆక్రమణలపై బుధవారం రోజు ప్రచురితమైన వార్తా కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. పేట్ బషీరాబాద్ పరిధిలోని సర్వే నంబర్ 25/1లో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని, అక్కడ ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఓ ప్రైవేట్ హుడా లేఅవుట్‌కు ఆనుకొని ఉన్న ఈ విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు గత వారం వెలుగులోకి వచ్చింది. ఇందులో భాగంగా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా బోరు తవ్వకాలు చేపట్టడంతో ఈ వ్యవహారంపై వార్తాపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై స్పందించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సదరు స్థలం ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. వెంటనే ఆ స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని, ఎవరూ ఆక్రమణలకు పాల్పడకుండా ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. గత వారం వెలుగులోకి వచ్చిన ఈ అక్రమ వ్యవహారంపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో అధికారుల స్పందనకు అభినందనలు తెలుపుతున్నారు.

జూపార్క్ ఆవరణలో నెహ్రూ జయంతి



చార్మినార్, నవంబరు, 14(ప్రభాతవార్త : భారత దేశ ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ జయంతి సందర్భంగా శని వారం నెహ్రూ జూ పార్కు ఆవరణలో ఉన్న నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మెన్ పులిపాటి రాజేష్ కుమార్. కాంగ్రెస్ నాయకులు జి. కన్నయ్య లాల్. ముజాహిద్ హుస్సేన్, ఇక్బాల్, ముశాకాసీం, గణేష్, జయ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



ఆకస్మిక తనిఖీలు ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో మాజీ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్

హైదరాబాద్,నవంబరు 14, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం తగదని, సమస్యల పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశించారు. శనివారం అలీ కేఫ్ చౌరస్తాలో ఆయన ఆకస్మికంగా పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కలుషిత మంచినీటి సరఫరాలో ఇబ్బందులు, వీధి దీపాలు పనిచేయకపోవడం, రహదారులపై చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పనిచేయని వీధి దీపాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులపై చెత్త పేరుకుపోకుండా నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం అధికారుల బాధ్యతని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్, ఉద్యమ నేత మల్లికార్జున్ యాదవ్,రామారావు యాదవ్, లింగం గౌడ్,మహేష్ ముదిరాజ్, జలమండలి అధికారులు డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణ, మేనేజర్ నజీర్, జిహెచ్ఎంసి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ స్థలాల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలి : గోవర్ధన్



ఆలయంలో శ్రమదానం నిర్వహిస్తున్న పల్లపు గోవర్ధన్

జూబ్లీహిల్స్, నవంబరు 14, ప్రభాతవార్త: ఆలయాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని భాగ్యనగర్ ఉత్సవ సమితి కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గ సీనియర్ నేత పల్లపు గోవర్ధన్ విమర్శించారు. ఫిల్మ్‌నగర్‌లోని వినాయకనగర్ శ్రీ పర్వతాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో భారీ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు పెద్దెత్తున హాజరయ్యారు. దాదాపు 500 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఆలయ పరిసరాలను మొత్తం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పల్లపు గోవర్ధన్ మాట్లాడుతూ.. శ్రీ పర్వతాంజనేయ స్వామి ఆలయం అధికారుల నిర్లక్ష్యానికి గురవుతోందని, ఆలయ పరిరక్షణపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. ఒకవైపు ఆలయ స్థలం ఆక్రమణకు గురవుతుండగా, మరోవైపు భక్తులకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయం చుట్టూ వెంటనే ప్రహరీ నిర్మిస్తే స్థల ఆక్రమణలను అడ్డుకోవచ్చని సూచించారు.అధికారులు స్పందించకపోతే హిందూ సంఘాలతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల పరిరక్షణతో పాటు శ్రమదాన కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరింత విస్తృతంగానిర్వహిస్తామని తెలిపారు.

చాంద్రాయణగుట్టలో బల్దియా పవిత్ర వస్తువుల సేకరణ



పవిత్ర వస్తువుల సేకరణన శిబిరంలో జీహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది

చాంద్రాయణగుట్ట, నవంబరు 14, ప్రభాతవార్త : 'సంప్రదాయాన్ని కాపాడుకుంటూ..పర్యావరణాన్ని పరిరక్షించుకుందామంటూ' జీహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్, చాంద్రాయణగుట్ట సర్కిల్లోని చాంద్రాయణగుట్ట శ్రీ దేవి దేవాలయంలో దేవుళ్ల పవిత్ర వస్తువుల సేకరణా శిబిరాన్ని శనివారం నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.పాపయ్య పర్యవేక్షణలో డిఈఈ బాను ప్రతాప్ ఆధ్వర్యంలో ఎఈఈ హర్ష, ఎస్ఎస్ లింగారెడ్డి, ఎస్‌జెలు సంతోష్, బాలకృష్ణ, ఎస్ఎఫ్ఎ వాహెబుద్దీన్, సిబ్బంది ఉదయం 8.30 గంటల నుండి 11 గంటల వరకు సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి పాత దేవతా చిత్రాలు, క్యాలెండర్లు, ఫ్రేములు, పాత విగ్రహాలు, మాలిన్యాలు, పూజా సామాగ్రిని వేర్వేరు పెట్టెల్లో సేకరించారు. బల్దియా అధికారులు పవిత్ర వస్తువుల సేకరణ పేరుతో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. దేవుళ్ల కళా విహీనమైన, పాడైన చిత్రపటాలు, ఫ్రేమ్‌లు, విగ్రహాలను, మాలిన్యాలను ఎక్కడ విసర్జించాలో తెలియక ఇళ్ళలోనో, చెత్తకుండీలు, పాడు బడిన బావులు, చెరువులు, చెట్ల పొదల్లో వేయకుండా ఇలా ప్రత్యేక శిబిరం నిర్వహించటం పవిత్ర కార్యమని దేవి దేవాలయ ప్రధాన అర్చకులు ప్రమోద్ కుమార్ కార్వాంకర్ పేర్కొన్నారు. ఇలాంటి శిబిరాలు చేపట్టే ముందు ప్రజల్లో తగిన ప్రచారం కల్పిస్తే మంచి స్పందన లభిస్తుందన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సుచిత్ర, కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ హైస్కూల్స్‌లో బాలల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం



బాలల దినోత్సవం సందర్భంగా అమీర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి ఎసతీష్‌రావు



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్‌భవన్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు130 సైకిళ్లను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి దానం నాగేందర్ ,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షరీఫ్ బాయి, డివిజన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



గౌలిపుర డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్తీక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీ నియర్ కాంగ్రెస్ నాయకులు అల్లం భాస్కర్, కే. రవిరాజ్, మామిడి కృష్ణ, రాజుయాదవ్, కార్తీక్,డల్లు శివ కుమార్, మామిడి శ్రీనివాస పాల్గొన్నారు.



బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి ఎంక్లేవ్ సంక్షేమ సంఘం సభ్యులు



మధురానగర్ స్టేట్ హోమ్‌లోని శిశువిహార్‌లో పిల్లలకు ఆట వస్తువులను, దుస్తులను పంపిణి చేసిన డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి

భగవాన్ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలు

-17 నుంచి 23 వరకు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు

హైదరాబాద్,నవంబరు 14, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నల్లకుంటలోని శివం మందిరంలో ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు వారం రోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్, శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్వరరావు తెలిపారు.శనివారం శివంలో హైదరాబాద్ జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్ డి దేవేందర్,మీడియా ఇన్‌చార్జ్ వై.శ్రీనివాసరావులతో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, పూజలు, భజనలు నిర్వహించనున్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని 16 సత్యసాయి సమితుల నుంచి పల్లకీలు శివం మందిరానికి చేరుకుని పల్లకీ సేవ నిర్వహిస్తాయి. అదే రోజు నిత్య నారాయణ సేవ ప్రారంభమవుతుంది. బాలవికాస్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్య నాటికలు, సంగీత విభావరి, ఆధ్యాత్మిక చర్చలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ నెల 19న సత్యసాయి సత్యనారాయణ వ్రతాలు, 20న సాయికథ నృత్య ప్రదర్శన, 21న పూర్వ విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమం, 22న సంగీత



భగవాన్ శ్రీసత్యసాయిబాబా జయంతి వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మల్లేశ్వరరావు, దేవేందర్, వై.శ్రీనివాసరావు

వాద్య విభావరి నిర్వహించనున్నారు. 23న మహా రుద్రాభిషేకం సత్యసాయి బాబా జన్మదినమైన ఈనెల 23న ఉదయం 5.15 గంటలకు సాయి జగన్నాథ రథోత్సవం, నగర సంకీర్తన నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటలకు 101 మంది వేద పండితులతో మహా రుద్రాభిషేకం, 11.30 గంటలకు మహా నారాయణ సేవ జరగనున్నాయి. సాయంత్రం సంగీత విభావరి, ఊయల సేవ, కేక్ కటింగ్, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులు పొందాలని మల్లేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ పరిరక్షణకు సురక్షిత సోలార్ అవసరం : శాస్త్రవేత్త ఇబ్రామ్ గణేష్

హైదరాబాద్,నవంబర్ 14,ప్రభాతవార్త: సౌరశక్తిని సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు పర్యావరణ ప్రభావాలను తగ్గించే సురక్షిత సోలార్ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామని శాస్త్రవేత్త డాక్టర్ ఇబ్రామ్ గణేష్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత 18 ఏళ్లుగా సోలార్ ప్యానెళ్ల సామర్థ్యం పెంపు, సూర్య రశ్మిని నిల్వ చేసి పెట్రోల్, డీజిల్ వంటి సింథటిక్ ఇంధనాలుగా మార్చే సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం వినియోగిస్తున్న సోలార్ ప్యానెళ్లలో విద్యుత్ ఉత్పత్తితోపాటు వెలువడే ఉష్ణశక్తి వృథా అవుతోందని, దానిని కూడా సేకరించి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యంతో ఎస్ఎల్‌పిపి (సెమీకండక్టర్ అండ్ లిక్విడ్ అసిస్టెడ్ ఫోటోథెర్మల్ ఎఫెక్ట్) సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామని, దీని ద్వారా సోలార్ ప్యానెళ్లలో ఉత్పత్తయ్యే వేడిని ద్రవ మాధ్యమం ద్వారా సేకరించి అదనపు విద్యుత్, వేడి నీటిని ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. ప్రస్తుతం ఐదారుగురు సభ్యులతో కూడిన తమ ఫౌండేషన్ బృం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న శాస్త్రవేత్త గణేష్

దం సొంత నిధులతో సోలార్ పరిశోధనలు కొనసాగిస్తోందన్నారు.తమ ఆవిష్కరణలను నిపుణుల కమిటీతో పరిశీలించి, శాస్త్రీయంగా నిర్ధారితమైతే ప్రోత్సహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణతోపాటు దేశ ఇంధన స్వావలంబనకు ఉపయోగపడే సురక్షిత సోలార్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని డాక్టర్ ఇబ్రామ్ గణేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఇంబ్రామ్ అన్నపూర్ణ, డా. ఇబ్రామ్ రాజ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంచితనం, మానవత్వానికి సంకేతం కళాకారులను ఆదుకోవడం : కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, నవంబరు 14 ప్రభాతవార్త : పేద జానపద కళాకారుల కష్టాలు, బాధలు, పరిస్థితులు వర్ణనాతీతం... బాధాకరమని, ఇలాంటి నిర్వాహక సంస్థలు ముందుకొచ్చి వీరికి తమకు వీలైనంత వరకు ఆర్థిక సహాయసహకారాలు అందించి ఆదుకోవడం మంచితనానికి సంకేతం, మానవత్వానికి సంకేతం, ఎంతో ముదావహమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ముఖ్యంగా జానపద కళాకారులు కళాప్రదర్శనలకు వెళ్లేసమయంలో ప్రమాదాలకు గురైన వారికి సహాయం చేయడం శ్లాఘనీయమని సంఘం, సారిపల్లి కొండలరావు సేవలను అభినందించారు. ముఖ్యంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు, బహుజన బతుకమ్మ ఛైర్‌పర్సన్, గొప్ప కళాకారిణి విమలక్క సమాజం కోసం చేస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు. విమలక్క సామాజికవర్గంలో ఆమె అరుణోదయం... ఆమెను చూస్తూవుంటే ఒక పూలబుట్ట అని అభివర్ణించారు. మంచిపని చేసేవారిలో దైవం కొలువై ఉంటాడని, గత తొమ్మిదేళ్లుగా సారిపల్లి కొండలరావు ప్రతీనెలా పేద కళాకారుల కోసం లక్షరూపాయల ఆర్థిక సహాయ వితరణ కావిస్తూ ఆదుకొంటున్న కనిపించే దైవం సారిపల్లి కొండలరావు అని రమణాచారి అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతి కశాఖ, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ సౌజన్యంతో




విమలక్కను శ్రీమతి స్నేహలత మురళి కీర్తి పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, కొండలరావు, లక్ష్మీనారాయణ తదితర అతిథులు

యువకళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు పి.మురళీకృష్ణ, సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, వంగ శ్రీనివాస్‌గౌడ్, సుంచు లింగయ్య, నారాయణ, ఆదినారాయణ, విజయశ్రీ, లలిత తదితరులతో కలిసి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు, బహుజన బతుకమ్మ ఛైర్‌పర్సన్ విమలక్కను ఘనంగా సత్కరించి శ్రీమతి స్నేహలత మురళి కీర్తి పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం పలువురు పేద జానపద కళాకారులకు నగదు పురస్కారం ప్రదానంచేసి ఆర్థిక సహకారం అందించారు.

జైన భగవతి దీక్ష మహోత్సవం ఊరేగింపు

గోషామహల్,నవంబర్ 14ప్రభాతవార్త: మహారాష్ట్రకు చెందిన 25ఏళ్ల సంజన లునావత్‌జైన్ స్వాధీ దీక్ష స్వీకరించనున్న నేపథ్యంలో జైన భగవతి దీక్ష మహోత్సవంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఘనమైన ఊరేగింపులో సుమారు 3వేల మందికిపైగా భక్తులు పాల్గొన్నారు.శనివారం లలిత కళాతోరణం నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు పబ్లిక్ గార్డెన్స్,నాంపల్లి మెట్రో స్టేషన్,గాంధీభవన్,అజంతా గేట్‌మీదుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌చేరుకుంది. పాతకాల పు, కార్లు,గుర్రాలు,సంప్రదాయ వాయిద్య బృందాలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్ మైదానంలో సంజన సంప్రదాయ పర్షిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో తనవ్యక్తిగత విలువైన వస్తువులు,ఆస్తులు,నగదును దానం చేశారు.ప్రాపంచిక జీవితంపై మమకారాన్ని విడిచిపెట్టి,త్యాగం,వైరాగ్య మార్గంలో పయనించడానికి ఇది ప్రతీకగా నిలిచింది.ఎం.బి.ఏ పూర్తి చేసిన సంజన ప్యాషన్‌డిజైనింగ్‌లో శిక్షణ పొందడమే కాకుండా సొంతంగా బొటిక్ ప్రారంభించి వ్యాపా



జైన్ స్వాధీ దీక్షకు ముందు 25ఏళ్ల సంజన లునావత్,జైన్‌ప్రతినిధులు

రంలోను మంచి గుర్తింపుతెచ్చుకున్నారు.అయితే 12ఏళ్ల వయస్సు నుంచే జైన ధర్మం,ఆధ్యాత్మికత పట్ల ఆకర్షితులైన ఆమె తన కెరీర్‌వ్యాపారం,భౌతిక సుఖాలను వదులుకుని జీవితాన్ని జైన ధరానమనికి అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు.జైన భగవతి దీక్ష కార్యక్రమం ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో పూజ్యఆచార్య1008 జ్ఞానచంద్రజీమహారాజ్ సాహెబ్ మార్గదర్శకత్వంలో జరగనుంది.వందలాదిమంది భక్తులు హాజరవుతారన్నారు.

శతజయంతి ఉత్సవాలను రెండు రాష్ట్రాల్లో నిర్వహించాలి

చిక్కడపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త : నాటక రంగాన్నే శ్వాసగా, కళాకారుల అభ్యున్నతే లక్ష్యంగా అవిశ్రాంత కృషి చేసిన ఏ.ఆర్. కృష్ణ తెలుగు నాటక రంగ స్వర్ణయుగ కర్త అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు, ఏపీ పూర్వ శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కొనియాడారు. శనివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లో పద్మభూషణ్ ఏ.ఆర్. కృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏ.ఆర్. కృష్ణ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రముఖ రచయిత, నటుడు సంజీవికి ఏ.ఆర్. కృష్ణ దుగ్గిరాల సోమేశ్వరరావు పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం గానసభలో జరిగింది.ముఖ్య అతిథిగా మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, అనంతరం నాటక రంగంలో వివిధ దేశాల్లో అధ్యయనం చేసిన ఏ.ఆర్. కృష్ణ, తెలుగు రంగస్థలంపై వినూత్న ప్రయోగాలతో సంచలనం సృష్టించారన్నారు. 100 మంది కళాకారులతో ప్రయోగాత్మకంగా మాలపల్లి నాటకాన్ని ప్రదర్శించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. తెలుగు వారి గొప్పతనాన్ని చాటిచెప్పేలా కృష్ణ శతజయంతి ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏడాది పొడవునా నిర్వహించాలని ఆకాంక్షించారు.సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ నాటక రంగంలో తొలిసారిగా పద్మభూషణ్ పురస్కారం అందుకున్న ఘనత ఏ.ఆర్. కృష్ణకే దక్కుతుందన్నారు. ఆయన స్థాపించిన నట శిక్షణ కేంద్రం ద్వారా ఎందరో గొప్ప కళాకారులు దేశానికి పరిచయమయ్యారని, వారిలో పురస్కార గ్రహీత సంజీవి ఒకరని పేర్కొన్నారు. సినిమా, నాటకం, టీవీ మాధ్యమాల్లో రచయితగా అగ్రస్థానంలో నిలిచిన సంజీవి నిస్వార్థ కళాప్రియుడని ప్రశంసించారు. ఏ.ఆర్. కృష్ణ విగ్రహాల స్థాపనకు రెండు తెలుగు రాష్ట్రాల్లో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి, ప్రముఖ రంగస్థల ప్రయోక్త డి.ఎస్.ఎన్. మూర్తి, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, కృష్ణ సోమేశ్వరరావుల కుమారులు డాక్టర్ దుగ్గిరాల గౌరీపతి శాస్త్రి, ప్రకాష్ నీలం తదితరులు పాల్గొన్నారు.



నటుడు సంజీవికి ఏ.ఆర్. కృష్ణ దుగ్గిరాల సోమేశ్వరరావు పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పూర్వ శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ, రఘురాం, డాక్టర్ దుగ్గిరాల గౌరీపతి శాస్త్రి,అడుసుమల్లి ప్రకాష్ నీలం, గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దనమూర్తి,

సుందరయ్య పార్కులో ఉచిత మధుమేహ శిబిరం



సంపత్ రెడ్డి ని సత్కరిస్తున్న తెలంగాణ హై కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఎస్.సురేందర్ రెడ్డి

చిక్కడపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త) :

ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఎస్.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉజ్వల్ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్ కుమార్, సీనియర్ డైటీషియన్ డాక్టర్ సౌజన్య పాల్గొని మధుమేహం, డయాబెటిక్ నెఫ్రోపతి నివారణ, ఆహార నియమాలు, నిత్య వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై నడకదారులకు సూచనలు చేశారు. ఇదే వేదికపై క్లబ్ మాజీ అధ్యక్షుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ఏరియా ఉపాధ్యక్షుడు కె.సంపత్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హై కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఎస్.సురేందర్ రెడ్డి, క్లబ్ పూర్వ అధ్యక్షులు రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

యువతులకు వేధింపులు.. ప్రైవేట్ చిత్రాలతో బెదిరింపులు

జూబ్లీహిల్స్, నవంబరు 14, ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయాలు పెంచుకుని మహిళలను ప్రేమ పేరుతో మోసం చేయడం, లైంగిక వేధింపులకు పాల్పడటం, ప్రైవేట్ ఫొటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఘటనలు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొన్నాయి. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన ఓ మహిళకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎలిచిపురం శరత్‌చంద్ర (39) పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్తా సంబంధంగా మారిన అనంతరం, మద్యం మత్తులో ఉన్న సమయంలో తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. పలుమార్లు తన ఇష్టానికి వ్యతిరేకంగా శారీరక సంబంధం కోసం బలవంతం చేయడంతో పాటు, శారీరకంగా దాడి చేసి చంపేస్తానని బెదిరించాడని ఆరోపించింది. తన వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేయడమే కాకుండా, వాటిని దుర్వినియోగం చేసి ఇతరులకు పంపించాడని తెలిపింది. సంబంధం తెగిపోయిన తర్వాత కూడా తనను, కుటుంబ సభ్యులను వేధిస్తూ అవమానాలకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు **మరో ఘటనలో..** టీవీ సీరియళ్లలో నటించే అవకాశాలు కల్పిస్తానని నమ్మించి ఓ మహిళను బొరగడ్డ కాళిదాస్ అనే వ్యక్తి మోసం చేశాడు. నటన అవకాశాలతో పాటు యూట్యూబ్ ద్వారా డబ్బులు సంపాదించవచ్చని చెప్పి ఆమెతో పరిచయం పెంచుకున్నాడని, అనంతరం శారీరక సంబంధం కోసం బలవంతం చేశాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. తనకు తెలియకుండా నగ్న చిత్రాలు తీసి, తిరిగి తన వద్దకు రాకపోతే వాటిని బంధువులకు పంపిస్తానని, సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడని తెలిపింది. చంపేస్తానని కూడా హెచ్చరించినట్లు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో నుండి వెళ్లిన యువతి అదృశ్యం..

అత్తాపూర్ నవంబరు 11,ప్రభాతవార్త : కుటుంబ సభ్యులకు తెలియకుండా ఓ యువతి ఇంట్లో నుండి వెళ్లిపోయిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుం ది.పోలీసులు వివరాల ప్రకారం...రాజేంద్రనగర్‌లో పిఎస్ పరిధిలో ఓ యువతి (17) గతంలో ఓ యువకుడితో వెళ్లి పెళ్లి చేసుకుంది. కుటుంబ సభ్యులు కుమార్తెను తీసుకొవచ్చారు. ఎడవ తరగతి చదువుతున్న యువతి స్కూల్ మానేసి ఇంట్లోనే ఉంటుంది.ఈ క్రమంలోనే శుక్రవారం స్కూల్‌కి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదు.దీంతో కుటుంబ సభ్యులు గతంలో పెళ్లైన యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నిజాంపేట్‌లో 60 ఏళ్ల మహిళ అదృశ్యం..

కొంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో 60 ఏళ్ల మహిళ అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. మహిళ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించగా, బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జర్నలిస్ట్ కాలనీకి చెందిన ముక్కర్ల లాలయ్య భార్య ముక్కర్ల రాధిక (60) ఇంటి నుంచి వెళ్లిన అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు, తెలిసిన వారి వద్ద ఆమె కోసం గాలించినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆమె ఉపయోగిస్తున్న ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎం.బి. రాజేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు మహిళ అదృశ్యమైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆమె ఎక్కడికి వెళ్లారు, ఏ పరిస్థితుల్లో కనిపించకుండా పోయారనే విషయాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.ముక్కర్ల రాధిక ఆచూకీ తెలిసిన వారు 8712663160 నంబర్‌కు సమాచారం అందించాలని బాచుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ దాలినాయుడు కోరారు.

ఆటో వెనుక సీటులో మృతదేహం..

సంజీవరెడ్డినగర్, నవంబర్ 14, ప్రభాతవార్త: ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో వెనుక సీటులో వ్యక్తి మృతదేహం లభించడం కలకలం రేపింది. ఐపీఎస్ క్వార్టర్స్ లైన్‌లో నిలిపి ఉంచిన ఆటోలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్సార్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆటోను, మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద లభించిన ఓటర్ ఐడీ ఆధారంగా ఉడుత శంకర్ గౌడ్ (35)గా గుర్తించారు. పోలీసుల ప్రాథమిక పరిశీలనలో మృతుడి శరీరంపై ఎలాంటి గాయాల ఆనవాళ్లు కనిపించలేదని తెలిపారు.అయితే శంకర్‌గౌడ్ మృతికి అసలు కారణం ఏమిటన్నది ఇంకా తెలియరాలేదు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, నివేదిక ఆధారంగా మృతికి గల కారణాలను నిర్ధారించనున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఎస్సార్‌నగర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అత్త పేరుతో వాట్సాప్ సందేశం..

కోడలికి రూ.40 వేల సైబర్ మోసం

జూబ్లీహిల్స్, నవంబరు 14, ప్రభాతవార్త: అత్త వాట్సాప్ ఖాతా నుంచే సందేశం రావడంతో నమ్మిన ఓ కోడలు రూ.40 వేలు సైబర్ మోసానికి గురైంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేటలోని ఓయూ కాలనీకి చెందిన సైనీ మానసకు తన అత్త వాట్సాప్ ఖాతా నుంచి సందేశం వచ్చింది. యూపీఐ పనిచేయడం లేదని, అత్యవసరంగా రూ.40 వేలు కావాలని అందులో కోరారు. అత్త నుంచి సందేశం రావడంతో నిజమని నమ్మిన ఆమె ఫోన్‌పే ద్వారా రూ.40 వేలు పంపించింది. అనంతరం అత్తను సంప్రదించగా తాను డబ్బులు అడగలేదని, తన ఖాతా హ్యాక్ అయిందని చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించింది. ఈ మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ ఎస్‌బీఐ యాప్‌తో రూ.1.37 లక్షలు..

ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు అధికారులమంటూ వాట్సాప్‌లో సంప్రదించి నకిలీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించి ఓ వ్యాపారిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. బాధితుడి రెండు క్రెడిట్ కార్డుల నుంచి 11 అక్రమ లావాదేవీలు జరిపి రూ.1,37,199 కాజేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌లోని బంజారా గ్రీన్ కాలనీకి చెందిన మహమ్మద్ మజీద్ ఉద్దీన్ ఖాన్‌కు గుర్తుతెలియని వ్యక్తులు ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు సిబ్బందిగా పరిచయం చేసుకుని వాట్సాప్ ద్వారా నకిలీ ఎస్‌బీఐ కార్డ్ అప్‌డేట్ ఏపీకే ఫైల్ పంపించారు. దానిని ఇన్‌స్టాల్ చేయడంతో బాధితుడి ఫోన్‌పై నియంత్రణ సాధించి రెండు క్రెడిట్ కార్డుల ద్వారా 11 లావాదేవీలు జరిపి డబ్బులు కాజేశారు. మొత్తం రూ.1,37,199 కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇండ్లు కోల్పోయిన వారికి భరోసా : ఎమ్మెల్యే శ్రీగణేష్


4వ వార్డు గాంధీ కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 14 ప్రభాతవార్త: 4వ వార్డు పికెట్ గాంధీ కాలనీలో నివాసం ఉంటూ ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు తిరిగి ఇండ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ హామీ ఇచ్చారు. శనివారం గాంధీ నగర్ వాసులు పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇండ్ల స్థలాలపై వారు ఎదుర్కొంటున్నఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. రెవెన్యూ,హౌజింగ్ అధికారులతో చర్చించి ఇండ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా తిరిగి ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ కాలనీ అధ్యక్షురాలు సురేఖ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన క్యాన్సర్ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే ధ్యేయం


కార్ఖానలో రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్‌లో జ్యోతి ప్రజ్వల చేస్తున్న సిఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి

కంటోన్మెంట్,నవంబర్ 14 ప్రభాతవార్త: క్యాన్సర్ చికిత్సలో 5 యేండ్లలో 45 వేల అడ్మిషన్లు తీసుకొని 36 వేల మంది రోగులకు కీమో థెరపీలు, 3వేల మందికి రేడియేషన్ చికిత్సలతో అరుదైె మైలు రాయిగా నిలిచిందని రెనోవా గ్రూప్ అఫ్ అస్పటల్ వ్యవస్థాపకులు, సిఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి ఛీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సిఎస్.రావులు తెలిపారు. రెనోవా ఆసుపత్రి 5వ వార్షికోత్స వేడుకలను పురస్కరించుకొని శనివారం కార్ఖానలోని రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్‌లో నిర్వహించిన సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి చికిత్స వెనుక ఒక రోగి పోరాటం,కుటుంబ సభ్యుల అశా, వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేయడం వల్ల ప్రజలకు ఆసుపత్రిపై నమ్మకం ఉంటుందన్నారు. క్యాన్సర్ వైద్యాన్ని ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు రావడమే రెనోవా ఆసుపత్రి లక్ష్యమన్నారు. నైతిక విలువతో కూడిన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఇందివర్‌కిరణ్, ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, యూనిట్ హెడ్ జనార్ధన్ నందిగామ్ పాల్గొన్నారు.

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ పోరాటం


బైక్ ర్యాలీని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడి

నిజాంపేట్, నవంబర్ 14, ప్రభాతవార్త

గిగ్ వర్కర్ల హక్కులు, సంక్షేమం, మెరుగైన పని పరిస్థితుల కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన బైక్ ర్యాలీని కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ ర్యాలీలో నియోజకవర్గానికి చెందిన 200 మందికి పైగా గిగ్ వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. బైక్‌లపై ర్యాలీగా తరలి వచ్చిన గిగ్ వర్కర్లు తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నినాదాలు చేశారు. గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారికి సామాజిక భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు.

నెహ్రూ పాత్ర చిరస్మరణీయం : బండి రమేష్


విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 14, ప్రభాతవార్త

ఆధునిక భారతదేశ నిర్మాణంలో తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పాత్ర కొనియాడదగినదని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శనివారం కెపిహెచ్‌బి కాలనీ నాలుగో ఫేజ్‌లోని ప్రాథమిక పాఠశాలలో కెపిహెచ్‌బి డివిజన్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.కుల, మత, ఆర్థిక వివక్షలకు తావులేకుండా ప్రతి చిన్నారికి విద్య అందాలని నెహ్రూ ఆనాడే ఆకాంక్షి ంచారని, విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజేష్, శంకర్ గౌడ్, రంగమోహన్, సంధ్య, బాబ్జి కుమార్, నలినీకాంత్, బొచ్చు మల్లీ, అపర్ణ, విజయలక్ష్మి, కళ్యాణ్, అబ్దుల్లా, నితీష్ పాల్గొన్నారు.

ఎరుకల కులస్థుల సంక్షేమానికి కృషి : శ్రీరామ్ సదానందం


విద్యార్థినికి ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న శ్రీరామ్ సదానందం తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 14 ప్రభాతవార్త:

సామాజిక,ఆర్థిక,విద్యా,ఉద్యోగ రంగాలలో వెనుకబడి ఉన్న ఎరుకల ఎస్టీ కులస్థులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు వైఎస్‌టీ.ఈఏ.అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ సదానందం తెలిపారు. ఎరుకల కులానికి చెందిన నిరుపేద విద్యార్థిని దేవరాయ వర్ష ఉన్నత విద్యాను అభ్యసించడానికి తెలంగాణ రాష్ట్ర వైఎస్‌టీఈఏ సహకారంతో అ విద్యార్థినీకి ల్యాప్‌టాప్‌ను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జి.జె.సి.ప్రిన్సిపాల్ తిరుపతయ్య, సంఘం సలహాదారులు శ్రీరామ్ జ్ఞానేశ్వర్,చర్లపల్లి లక్ష్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బివిఆర్‌ఐటి హైదరాబాద్‌లో ఘనంగా అంతర్జాతీయ సాంకేతిక పరిశోధనా సదస్సు



సదస్సులో పాల్గొన్న వక్తలు

నిజాంపేట్, నవంబర్ 14, ప్రభాతవార్త

బాచుపల్లిలోని బీవీఆర్‌ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏడవ అంతర్జాతీయ డేటా ఇంజినీరింగ్, సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన సదస్సు (ఐసీడీఈసీటీ-2026) నవంబర్ 13, 14 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన సుమారు 200 మంది పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనలు, నూతన ఆలోచనలను పంచుకున్నారు. విశ్వసనీయమైన, స్థిరమైన సమాచార ప్రసార వ్యవస్థల కోసం తదుపరి తరం సమాచార మేధస్సు అనే ప్రధాన ఇతివృత్తంతో సదస్సు జరిగింది. కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యసనం, సమాచార విశ్లేషణ, భద్రతా యుత డిజిటల్ వ్యవస్థలు తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై నిపుణులు విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి అమెరికాకు చెందిన అంతర్జాతీయ విద్యుత్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్ల సంస్థ ప్రాంతం-4 విద్యా కార్యక్రమాల విభాగం అధ్యక్షురాలు ప్రొఫెసర్ డాక్టర్ అను గోఖలే ముఖ్య అతిథిగా హాజరై సంకేతాల వెనుక అంతరార్థం: కృత్రిమ మేధస్సు నిర్ణయ ప్రక్రియను అర్థం చేసుకోవడం అనే అంశంపై ప్రత్యేక ప్రసంగం చేశారు. విశిష్ట అతిథులుగా విష్ణు మహిళా విశ్వవిద్యాలయం, భీమవరం ఉపకులపతి, బీవీఆర్ ఐటి హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎన్. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. శారద తదితరులు పాల్గొన్నారు. ఉన్నత విద్యలో పరిశోధన, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.సదస్సులో డేటా ఇంజినీరింగ్, కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యసనం, మేధో గణన విధానాలు, సమాచార విశ్లేషణ, ఆధునిక సమాచార ప్రసార సాంకేతికతపై పరిశోధనా పత్రాలను ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. వివిధ దేశాలకు చెందిన పరిశోధకులు తమ నూతన పరిశోధనా విధానాలు, సాంకేతిక పరిష్కారాలను వివరించారు. శ్రీ విష్ణు విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు బీవీఆర్‌ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల పరిశోధన, నూతన ఆవిష్కరణలు, అంతర్జాతీయ విద్యా సంబంధాల అభివృద్ధిపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

కళల ద్వారానే జాతికి గుర్తింపు : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్


కళాకారులను సత్కరిస్తున్న మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ కెవి.రమణాచారి, చిత్రంలో మద్దాళి రఘురాం తదితరులు ఉన్నారు

చిక్కడపల్లి నవంబర్ 14, ప్రభాతవార్త : ఏ దేశానికైనా, జాతికైనా ప్రత్యేక గుర్తింపు రావాలంటే అది కేవలం కళల ద్వారానే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసన సభ పూర్వ ఉపసభాపతి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయగానసభలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పౌరాణిక, పద్య, సాంఘిక నాటకోత్సవాలను , కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కిన్నెర 49వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌరాణిక, పద్య, సాంఘిక నాటకోత్సవాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ చరిత్రలో ఎందరో మహా పాలకులు ఉన్నప్పటికీ, శ్రీకృష్ణదేవరాయల వంటి వారిని నేటికీ స్మరించుకుంటున్నామంటే.. అందుకు వారు కళలు, సాహిత్యం, భాషా పరిరక్షణకు చేసిన కృషే కారణమని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి మాట్లాడుతూ.. నేటి తరం ప్రజలు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూడటంపై చూపుతున్న ఉత్సాహాన్ని, సంప్రదాయ నాటకాలను తిలకించడంలో చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రేక్షకులు నాటక రంగానికి ఆదరణ పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఆదిలీల ఫౌండేషన్ అధినేత ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురాం, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ పానుగంటి లక్ష్మీనరసింహం పంతులు రచించిన, డాక్టర్ విభానుపూడి సుబ్బరాజు వహించిన పాదుకా పట్టాభిషేకం" (పౌరాణిక నాటకం) ను సుమిత్ర యూత్ అసోసియేషన్ (ఖమ్మం) ప్రదర్శన జరిగింది.

విహెచ్‌ను సన్మానించిన లక్ష్మతి యాదగిరిగౌడ్



విహెచ్‌ను సన్మానిస్తున్న లక్ష్మతి యాదగిరిగౌడ్, నాగభూషణం, గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్,నవంబరు 14, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపి వి.హనుమంతరావును పీసీసీ కార్యదర్శి లక్ష్మతి యాదగిరి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గంలోని బాగ్ అంబర్‌పేటలో ఉన్న హనుమంతరావు నివాసంలో సత్యానారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, పీసీసీ కార్యదర్శి లక్ష్మతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ గౌడ్ తదితరులు హనుమంతరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

మూడేళ్లుగా ఫ్లాట్ల కోసం ఎదురుచూపులు..

వాసవి అర్బన్ యాజమాన్యంపై ఫ్లాట్ ఓనర్ల ఆగ్రహం


ఆందోళన చేస్తున్న ఫ్లాట్ ఓనర్లు

కొంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

వాసవి అర్బన్‌లో ఫ్లాట్ల అప్పగింతలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఫ్లాట్ ఓనర్లు ఆందోళనకు దిగారు. తమకు కేటాయించిన ఫ్లాట్లను నిర్ణీత గడువులోగా అప్పగించకుండా భవన నిర్మాణ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత మూడేళ్లుగా ఫ్లాట్ల కోసం ఎదురుచూస్తున్న 1,800 మందికి పైగా బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తాము ఇప్పటికే డబ్బులు చెల్లించి ఫ్లాట్లను కొనుగోలు చేసినప్పటికీ, ఇప్పటివరకు వాటిని స్వాధీనం చేయకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో నిర్మాణ పనులు పూర్తి చేసి ఫ్లాట్లను అప్పగించాల్సి ఉన్నప్పటికీ, యాజమాన్యం పదేపదే జాప్యం చేస్తోందని ఆరోపించారు.ఫ్లాట్లను వెంటనే అప్పగించడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) సంస్థ జరిమానా విధించినప్పటికీ యాజమాన్యం తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ఫ్లాట్ ఓనర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఆదేశాలు, జరిమానాలను సైతం పట్టించుకోకుండా జాప్యం కొనసాగించడం సరికాదని మండిపడ్డారు.మూడేళ్లుగా తమ సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నామని, యాజమాన్యం వెంటనే స్పందించి ఫ్లాట్లను స్వాధీనం చేయాలని కోరారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఆందోళనను కొనసాగిస్తామని బాధితులు హెచ్చరించారు. పెద్ద సంఖ్యలో ఫ్లాట్ ఓనర్లు రోడ్డుపై బైఠాయించడంతో బాచుపల్లి వాసవి అర్బన్ ఫ్లాట్ల వివాదం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఉత్తమ ఉపాధ్యాయులతోనే విద్యాసంస్థల పురోగతి : ఎమ్మెల్యే మల్లారెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబరు 14 ప్రభాతవార్త

పెరుగుతున్న శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆర్టిఫిషియన్ ఇంటలీజెన్స్(ఎఐ)పట్ల ప్రతివిద్యార్థికి అవగాహన, పరిజ్ఞానం కలిగి ఉండాలని మేడ్చెల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సి.హెచ్. మల్లారెడ్డి అన్నారు. చింతల్ శ్రీసాయికాలనీలో సెయింట్ మార్టిన్స్ హైస్కూల్ 28వ వార్శికోత్సవానికి పాఠశాల అధ్యక్షులు మర్రి లక్ష్మణ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్‌పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగివుంటేనే తమ పిల్లలకు ఆదిశగా అడుగులు వేసే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగా ఎఐ అంశంపట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పూర్తి అవగాహన కలిగి వుండాలని సూచించారు. పాఠశాలలో తమపిల్లలు ఎలాంటి విద్యను బోధిస్తున్నారో తమతల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సెయింట్ మార్టిన్స్ అధ్యక్షులు ఎం.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులు శారీరక దారుఢ్యానికి క్రీడలపట్ల ప్రత్యేకశ్రద్ద కనబర్చాలని సూచించారు. సెయింట్ మార్టిన్స్‌హైస్కూల్ 28వ వార్శికోత్సవ నివేదికను పాఠశాల ప్రిన్సిపల్ రోహిణి రేమెళ్ల ప్రదర్శించారు. అతిథిలుగా రిటైర్డ్ ఐఎస్ అధికారి నాగిరెడ్డి, ఎన్‌సిసి వారెంట్ ఆఫీసర్ సతోశ్‌కుమార్, డాక్టర్.ప్రీతిరెడ్డి, పాఠశాల బోర్డు సభ్యులు లక్ష్మణ్‌రెడ్డి, రాజశేఖర్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్ రోహిణిలు పాల్గొన్నారు.

సమాజ సంక్షేమానికి మదర్ సేవ సమితి కృషి : కొండల్‌రెడ్డి


విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన మదర్ సేవాసమితి చైర్మన్ కొండల్‌రెడ్డి, తదితరులు

శేరిలింగంపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

సమాజ సంక్షేమానికి ఇతోధికంగా ఇరువది ఒకటి ఏళ్లుగా కృషి చేస్తున్నామని మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి తెలిపారు. మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి నేటికి 21వ సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డినగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బద్దం కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తు ఉత్పత్తుల నివారణ కోసం గన్నీ బ్యాగ్‌ల వాడకాన్ని పెంచేందుకు స్వచ్ఛందంగా 18వేల గన్నీ బ్యాగులను తయారు చేయించి వివిధ కూరగాయల మార్కెట్ల వద్ద బస్తీలలో ప్రజలకు ఉచితంగా అందజేయటం జరిగిందన్నారు. పలు హోటళ్ల వద్ద స్టీల్ జగ్గులు, వాటర్ గ్లాసులు, టీ గ్లాసులు అందించి ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు కృషిచేశామన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోద్యాయులు కుర్మారావు,ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, విమల తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు రమేష్, రాంబాబు, ఎస్‌పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి మరింత వేగం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కొంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

మౌలిక వసతుల కల్పనతోనే ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కొంపల్లి సర్కిల్ పరిధిలోని శ్వేత శుభం వద్ద సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణకు అనుగుణంగా కొంపల్లి పరిధిలోని కాలనీల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు.కొంపల్లి ప్రాంతం రోజురోజుకు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాల మెరుగుదల వంటి పనులను దశలవారీగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్వేత శుభం చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సెక్రటరీ రమేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి దామోదర్ పుట్ట, కోశాధికారి శివకుమార్ రెడ్డి, డైరెక్టర్లు వినయ్ కుమార్, సుబ్రజిత్ నాథ్, జోగి జోగారావు, వాణి, కాలనీవాసులు, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, వినోద్ కుమార్, నాయకులు వేణు, ఎండీ ఖాదర్ (షన్ను భాయ్), కిట్టు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

సేవా కార్యక్రమాలను అభినందించిన జగదీశ్వర్ గౌడ్



ఉచిత మందులు పంపిణీ చేస్తున్న ఉదయ్ కిరణ్

మియాపూర్ నవంబర్ 14, ప్రభాతవార్త:

ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. మియాపూర్-మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని నివ్రితి హోమ్స్ కమ్యూనిటీ హాల్‌లో మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో, నివ్రితి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ కూడా ఉదయ్ కిరణ్ సేవా నిరతిని అభినందించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తమ ప్రధాన ప్రాధాన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, చంద్రమౌళి, రావిపాటి వెంకటేశ్వర్లు, బాబ్జీ, సింధూర, నాగేశ్వర రావు, శ్రీకాంత్, శ్రీనివాసు, శరత్, మధు, రాధాకృష్ణ, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, సాయినిఖిల్, వినోద్, గిరి, అనిల్, కామినేని వాసు, కార్తీక్, వలభనేని నరసింహరావు, ప్రకాష్, సత్య, శేషగిరి రావు, శేఖర్, సుబ్బారావు, నరసింహారావు, శ్రీజిత్, రమేష్, గోపాల్, రాజేష్, వాసు, చాణుక్య, మహేష్, సుజాత, పద్మ, సత్యం తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, నివ్రితి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ వేణు గోపాల్, జనరల్ సెక్రటరీ ప్రసూన్ చిలుకూరి, సుధాకర్ ఆత్మకూరి, శ్రీనివాస్ జాంపల్లి, సాయి గణేష్ మారిశెట్టి, రాఘవేంద్ర ఆకుల, నాగరాజు కొవ్వి, హేమంత్ రెడ్డి మాడ, అలేఖ్య రెడ్డి, అనిల్, జగన్మోహన్ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హెబ్రోను చర్చి సొసైటీ ప్రతినిధి రాగి వీరాచారి

చిక్కడపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త) : సామాజిక మాధ్యమాల్లో తనపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెబ్రోను చర్చి సొసైటీ ప్రతినిధి రాగి వీరాచారి పోలీసులను కోరారు. ఈ మేరకు శనివారం గోల్కొండ క్రాస్‌రోడ్డులోని చర్చి ప్రాంగణంలో ఆయన మాట్లాడారు.తన గొంతును మిమిక్రీ చేస్తూ నకిలీ ఆడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌తో పాటు ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీసు అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని రాగి వీరాచారి కోరారు.

పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి

- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి



అత్తాపూర్ నవంబరు 11,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని, ఇందులో భాగంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, కర్రోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో కార్తీక్, ఎం. కార్తీక్, ఎం. విఘ్నేష్, పి. నళికాంత్, ఎం. నిహాల్, ఎం. విశాల్, డి. సాయి కళ్యాణ్, సాయి వంశీ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను ఎవరైనా భయపెట్టాలని చూస్తే సహించేది లేదని, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. .కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

వైట్ కాలర్ ఆర్థిక నేరాలను అరికట్టడానికి సిట్, సిఐడి, సిసిఎస్, ఈడి సమావేశం కావాలి

సైఫాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న వైట్ కాలర్ ఆర్థిక నేరాల కట్టడికి సిట్, సిఐడి, సిసిఎస్, ఈడి అధికారులతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నేరాలను అరికట్టాలని విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ (విఆర్‌పిటి) కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్టుబడుల పేరుతో వందల కోట్ల రూపాయలు వసూలు చేసి మోసగిస్తున్న సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కోరారు. ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్‌నేషనల్, అక్షర చిట్ ఫండ్స్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి చార్జి షీటులను దాఖలు చేయాలని, బెయిల్‌పై ఉన్న నిందితులపై నిఘా ఉంచి, అక్రమ ఆస్తులను తక్షణమే అటాచ్ చేయాలని కోరారు. బాధితుల ఫిర్యాదులకు రసీదులు ఇస్తూ కోర్టుల ద్వారా ఆస్తులను విక్రయించి ప్రజల సొమ్మును తిరిగి ఇప్పించేందుకు సిఎస్, డిజిపి, సిపి చొరవ చూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చిన్నారులకు సందేశాత్మకం మనభద్రత-మనభాధ్యత వీధినాటకం



నాంపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగపంగ థియేటర్, యునైటెడ్ వే ఆఫ్ హైదరా బాద్ సంయుక్త నిర్వహణ లో ఇన్ముల్‌నర్వ, కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్స్‌లో థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులచే మన భద్రత - మన బాధ్యత అనే సందేశాత్మక వీధి నాటకాన్ని ప్రదర్శించారు. పిల్లల్లో వ్యక్తిగత భద్రత, అప్రమత్తత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ వీధి నాటకాన్ని రూపొందించారు. థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్న విద్యా ర్థులు తమ నటన, సంభాషణలు, హావభావాలతో నాటకాన్ని సమర్థవం తంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మేనేజర్ రాములు కళల ద్వారా పిల్లలలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగా హన, వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడంలో థియేటర్ శిక్షణ ఎంత గానో ఉపకరిస్తుందన్నారు. ఈ వీధి నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులను ఎంతగానో అభినందించి శుభాభీస్సులందజేసి నాటకానికి దర్శకత్వం వహించిన సింగపంగ ప్రభాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌సి కేంద్రాల్లో వివిధ కోర్సులలో శిక్షణ అందిస్తున్న మెంటర్స్ గౌరి, శ్రీకాంత్, శ్రావణ్, శ్రీపతి, పూజ, సాయి, హరీష్, పవన్, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

PUBLIC CUM CAUTION NOTICE

The general public is hereby cautioned that the approach road to Tridhatri Infra Private Limited and Sarvagna Projects, situated in Survey No. 145/G, admeasuring Ac. 3.00 Guntas, Railapur Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, belongs to my client, Sri D.A. Gopal, S/o. Late Doma Ashaiah and Late Doma Laxmamma, along with other co-owners, and not to the aforesaid companies.
Civil proceedings are pending before the competent Courts in O.S. No. 58/2026 and I.A. No. 287/2026. Further, Civil Case No. 287/2026 is pending before the Court of the Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District, against Tridhatri Infra Private Limited and Sarvagna Projects. It is the case of my client that the said companies have been avoiding service of Court notices and have failed to appear and participate in the proceedings despite the initiation of legal action. The subject land is also reflected as prohibited land in the Government revenue records, but registration may happen as approach road alone is illegal
Therefore, the general public is strictly cautioned against purchasing, acquiring, encroaching upon, or entering into any transaction concerning the said approach road or property. Any such transaction shall remain subject to the outcome of the pending litigation and shall be undertaken entirely at the concerned party's own risk and consequences.

SCHEDULE PROPERTY

All that piece and parcel of Agricultural Dry land in Survey No.145/G admeasuring Ac. 3-00 Gts., situated at Railapur Village, Medchal Mandal, District Medchal - Malkajgiri, and bounded by: - NORTH: Land of Mettu Bal Reddy. SOUTH: Agricultural land belonging to Ranga Reddy and others. EAST: Panadi (Road leading to Railapur). WEST: Agricultural land of Mettur Gal Reddy.

S. THULASI RAM (STR),
M.Tech | Ph.D. Law Scholar
STR LAW FIRM
H.No.6-3-609/16, Flat No.301, Balaji Apartment, Anand Nagar, Khairathabad, Hyderabad, Telangana-500004
Phone: +91-97034 12650

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
డివిజన్-30, GHMC

NIT No. 36/EE-30/GHMC/2026-27 తేది: 13.11.2026.
పని పేరు : GHMC, GZ, డివిజన్ 30 క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు. అంచనా మొత్తం(రూ.లక్షలలో): 51.60. బిడ్ స్వీకరణ ప్రారంభ/చివరి తేదీ మరియు సమయం : బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 14.11.2026, ఉ.11.00గం. వరకు మరియు బిడ్ స్వీకరణకు చివరి తేదీ, సమయం : 17.11.2026 ఉ.11.00గం. వరకు. అధికారి పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-30, GHMC, 5వ అంతస్తు, ఆటోస్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 30, GHMC.
DIPR.NO.13717-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 14.11.2026

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

సంక్షిప్త టెండర్ నోటీస్ నిట్ నెం. Engg-33/CMC/PTC-C-46/2026-27, తేది: 13.11.2026

నిట్ నెం.	పని పేరు	అంచనా మొత్తం/ ECV	డౌన్‌లోడ్ ప్రారంభ తేది	బిడ్ స్వీకరణ చివరి తేదీ & సమయం	EE పేరు & చిరునామా
సంక్షిప్త టెండర్ నోటీస్ నెం. Engg-33/CMC/PTC-C-46/ 2026-27, తేది: 13.11.2026	వివిధ రోడ్ల పక్కన నీటి ఫౌంటైన్‌లు యొక్క నిర్మాణం కొరకు 4 నం.	రూ. 139.50 లక్షలు	16.11.2026 ఉ.10.30 గం.	19.11.2026 మ.3.00 గం.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-46, ఫోన్ నెం. 7331189492

తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-46, SLP జోన్, GHMC
DIPR.No.13749-PP/CL/Advt/1/2026-27, తేది: 14.11.2026

వార్త CLASSIFIEDS

LOST OF DOCUMENT

I, Vedantam Yagna Narayana Murthy S/o Late V. Poornanandam R/o Flat No.504, Highlight Haveli, St. No.6 Habsiguda Hyderabad-500007. Lost My Rectification Deed No. 3736 of 2003 of Book 1 Registered at SRO, Kukatpally While Shifting My Residence. In Case, anybody find it please Contact : 9848912941 Or 9542239804
(Ro.No: 91518)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉద్వాసన కార్యక్రమం



జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉద్వాసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ముసారాంబాగ్ శానిటేషన్ ఎఇ నవీన్ కుమార్, సబ్ ఇంజనీర్ రఘు, చిత్రంలో సూపర్వైజర్ రవికుమార్, ఎస్ఎఫ్ఏ ముజీబ్ తదితరులు

మలక్ పేట, నవంబర్ 14, ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉద్వాసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముసారాంబాగ్ శానిటేషన్ ఎఇ నవీన్ కుమార్ పేర్కొన్నారు. ముసారాంబాగ్ ఎస్బిఐ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉద్వాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపయోగించని పాత దేవత చిత్ర పటాలను శానిటేషన్ అధికారులు, సిబ్బందికి స్థానిక ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా ఎఇ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శనివారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉద్వాసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపయోగించని పాత దేవత చిత్రపటాలను ప్రజలు తమకు అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ రఘు, శానిటేషన్ సూపర్వైజర్ రవికుమార్, ఎస్ఎఫ్ఏ ముజీబ్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, నవంబర్ 14, ప్రభాతవార్త: దివంగత మాజీ ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చౌకి రవికుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అజంపుర డివిజన్ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, నాయకులు సంగీత, విజయ, ప్రసనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు



తొర్రూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం, స్వయం పాలన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు కె. వెంకట్ రెడ్డి తదితరులు

మలక్ పేట, నవంబర్ 14, ప్రభాతవార్త: తొర్రూర్ జిల్లా పరిషత్ పాఠశాలలోజాతీయ బాలల దినోత్సవ వేడుకలు,స్వయం పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులువివిధ శాఖల పాత్రలను పోషిస్తూ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. విద్యార్థి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల కార్యకలాపాలను పర్యవేక్షించగా, విద్యార్థి ఉపాధ్యాయులు వివిధ తరగతులకు పాఠాలు బోధించి తమ బోధనా నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థి మంత్రివర్గం పాఠశాల అభివృద్ధి, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యా ప్రమాణాల పెంపుదల వంటి అంశాలపై చర్చించింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు కె. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు, నాయకులు, పాలకులని అని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు నాయకత్వం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించడం అవసరమని తెలిపారు. స్వయం పాలన దినోత్సవం విద్యార్థులకు పాఠశాల నిర్వహణలోని బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకునే గొప్ప అవకాశమని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌పైప్‌లైన్ల మరమ్మతు పనులు చేయాలి: నవారు మల్లారెడ్డి



వాటర్ పైప్‌లైన్లు ధ్వంసం అయిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని నాదర్‌గుల్ డివిజన్‌లో అల్మాస్‌గూడ వైఎస్ఆర్‌నగర్ పార్కు వద్ద నుండి రాజీవ్ గృహకల్ప సముదాయానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఎయిర్‌టెల్ సంస్థ వారు తమ కేబుళ్ళను ఏర్పాటు చేసుకోవడానికి అడ్డగోలుగా రోడ్లను తవ్వడం వల్ల వాటర్ పైప్‌లైన్లు పగిలిపోవడంపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి తీవ్రంగా స్పందించారు. పైప్‌లైన్ల డామేజీ వల్ల వైఎస్ఆర్‌నగర్‌కు గత రెండు నెలల నుండి నీటి సరఫరా నిలిచిపోవడంపై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండడంతో శనివారం ఆయన స్థానికులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎయిర్‌టెల్ సంస్థ వారు, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయం చేసుకొని పైప్‌లైన్ల మరమ్మత్తులు చేయాలని అన్నారు. ఈ మేరకు ఆయన జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వంశీ, కుమార్, శ్రీనివాస్, మురళి, రఘు తదితరులు పాల్గొన్నారు.



అస్మాన్ ఘడ్ డివిజన్ తిరుమల హిల్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్వాసన కార్యక్రమంలో భాగంగా పాత దేవత చిత్రాలను సేకరిస్తున్న శానిటేషన్ ఎఇ శరత్ రెడ్డి తదితరులు (మలక్ పేట, ప్రభాతవార్త)

ప్రభుత్వ భూముల కబ్జాలపై బిజెపి సమరశంఖం

-ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని పార్కులు, ఆసుపత్రులు ఏర్పాటు చేస్తాం

మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



తుర్కయంజాల్, నవంబర్ 14ప్రభాతవార్త ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా బీజేపీ నిరంతరం పోరాటం సాగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కేటాయించాల్సిన ప్రభుత్వ భూములు అక్రమాల బారిన పడుతున్నాయని, కొందరు అధికారులు, రాజకీయ నాయకులు, భూదందాదారుల సహకారంతో భూముల రికార్డులు మార్చి ప్రైవేటు వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయంటూ ఆరోపించారు. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనాలకు వినియోగించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూరు డివిజన్ మునగనూరులో సర్వే నంబర్ 44కు సంబంధించిన 12 ఎకరాల భూమి వద్ద శనివారం 53, 56వ డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ,ఆక్రమణలకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ భూములను ఆక్రమించి భవనాలు నిర్మించినా, రికార్డుల్లో మార్పులు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే నంబర్లు, పాత రెవెన్యూ రికార్డులు, జియో మ్యాపులు, శాటిలైట్ చిత్రాల ఆధారంగా భూముల వాస్తవ పరిస్థితిని గుర్తించవచ్చన్నారు. అక్రమాలకు సహకరించిన అధికారులతో పాటు సంబంధిత వ్యక్తుల పాత్రపైనా విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భూదందాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బీజేపీ అధికారంలోకి వస్తే అవసరమైతే ప్రత్యేక జైలు నిర్మాణం చేపడతామని వ్యాఖ్యానించారు.ప్రజా అవసరాలకే ప్రభుత్వ భూముల వినియోగం ఆక్రమణల నుంచి విముక్తి కల్పించిన ప్రభుత్వ భూములను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పార్కులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి గృహ నిర్మాణ పథకాల ద్వారా మోదీ టవర్స్ నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. ప్రభుత్వ భూములు కొందరి వ్యక్తిగత ఆస్తులుగా మారకుండా ప్రజలందరికీ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని వివరించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను బీజేపీ నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను బహిర్గతం చేయాలని, భూరికార్డుల్లో జరిగిన మార్పులపై విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, బచ్చిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం, కొత్త రామ్ రెడ్డి, తుళ్ల నరసింహ గౌడ్, కరాడి అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్ రెడ్డి, పాపన్న గౌడ్, కందాల బల్దేవ్ రెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఎలిమినేటి భరత్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్, మహిళలు వర్కాల వీణ తదితరులు పాల్గొన్నారు.

15న అఖిల భారత కిసాన్ బహిరంగ సభను జయప్రదం చేయండి : సామేల్



తుర్కయంజాల్ నవంబర్14,ప్రభాతవార్త నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (తిరేళీ) 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15వ తేదీన లక్షలాది మందితో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోడ సామేల్ పిలుపునిచ్చారు. ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ రాగన్నగూడ లోని సిపిఎం కార్యాలయంలో జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ సిపిఎం కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహిరంగ సభ వాల్పోస్టర్, గోడ పత్రికను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సామేల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోదీ ప్రభుత్వం 2014 ఎన్నికల మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్వహిస్తామని హామీ ఇచ్చింది రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 నాటి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించింది రైతాంగానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నిలబెట్టుకోకపోగా రైతులకు ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు 140 కోట్ల మంది ప్రజలకు ఆహారాన్ని అందించిన రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టినందుకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలను విద్యుత్ సవరణ బిల్లును కనీసం ప్రజాస్వామ్యతంగా చర్చించకుండా తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఆ చట్టాల రద్దు కోసం 500 కు పైగా రైతు సంఘాలు ఏకతాటిపైకి వచ్చి 13 నెలల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో పోరాటం చేశారని ఆ ఉద్యమం సందర్భంగా దేశవ్యాప్తంగా 750 మంది రైతులు ప్రాణాలు బలిదానం చేసి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగం వ్యవసాయ కూలీలు కార్మికులు మహిళలు విద్యార్థులు నిరుద్యోగ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నల్లగొండలో జరిగే 36వ అఖిల భారత కిసాన్ సభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తారని దీనికి ప్రారంభ సూచికంగా లక్షలాది మందితో నవంబర్ 15వ తేదీన జరిగే బహిరంగ సభలో కార్మికులు కర్షకులు సబ్బండ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తురకయంజాల్ కార్యదర్శి డి కిషన్, కమిటీ సభ్యులు కుంచపు వెంకటకృష్ణ, కే అరుణ్ కుమార్, ఎం సత్యనారాయణ, కే శ్రీరామ్, మూర్తి, పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీఆర్ఐ మాజీ డైరెక్టర్ వీపీ డిమ్రీకి ఉత్తరాఖండ్ గౌరవ్ సమ్మాన్



యుపి సిఎం యోగి ఆదిత్యనాద్ నుంచి పురస్కారం అందుకుంటున్న ఎన్‌జిఆర్ఐ మాజీ డైరెక్టర్ డా.విజయ్ ప్రసాద్ డిమ్రీ తదితరులు

ఉప్పల్, నవంబరు 14 ప్రభాతవార్త : ప్రముఖ భూభౌతిక శాస్త్రవేత్త, హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్–నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) మాజీ డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ డా.విజయ్ ప్రసాద్ డిమ్రీకి అరుదైన గౌరవం లభించింది. విజ్ఞానశాస్త్రం, సమాజ సేవకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు ఉత్తరాఖండ్ గౌరవ్ సమ్మాన్–2026 పురస్కారం ప్రదానం చేశారు. నవంబరు 11న లక్నోలో జరిగిన ఉత్తరాఖండ్ మహోత్సవ ప్రారంభోత్సవంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నుంచి ఆయన పురస్కారం అందుకున్నారు. ఇదే ఏడాది యూరోపియన్ జియోసైన్సెస్ యూనియన్ (ఈజీయూ) నుంచి ప్రతిష్ఠాత్మక క్రిస్టియాన్ హ్యూజెన్స్ మెడల్– 2026 ను కూడా ప్రొఫెసర్ డిమ్రీ అందుకున్నారు. అన్వేషణ భూభౌతిక శాస్త్రంలో గ్రావిటీ, మాగ్నెటిక్ క్షేత్రాల అధ్యయనానికి ఫ్రాక్టల్ జ్యామితి, స్కేలింగ్ విధానాలను అన్వయించడంలో చేసిన విశేష పరిశోధనలకు ఈ గుర్తింపు లభించింది. ఐదు దశాబ్దాలకు పైగా ఎన్‌జీఆర్ఐతో అనుబంధం కలిగిన డిమ్రీ 1970లో జూనియర్ రీసెర్చ్ ఫెలోగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం సంస్థ డైరెక్టర్‌గా 2001 అక్టోబరు నుంచి 2010 ఫిబ్రవరి వరకు సేవలందించారు. ఫ్రాక్టల్ మోడలింగ్, ఇన్వర్స్ దిజయరీ, సిగ్నల్ ప్రాసెసింగ్, గ్రావిటీ, మాగ్నెటిక్ అనామలీల విశ్లేషణ వంటి రంగాల్లో ఆయన చేసిన పరిశోధనలు అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. ఖనిజాలు, చమురు, సహజ వాయువు అన్వేషణతో పాటు భూగర్భ జలాల అధ్యయనం, కార్బన్ డయాక్సైడ్ నిల్వ పరిశోధనల్లోనూ ఆయన పరిశోధనలు ఉపయోగపడుతున్నాయి.150కి పైగా పరిశోధనా పత్రాలు, పలు పుస్తకాలను ప్రచురించిన ఆయనకు 2010 లో పద్మశ్రీ పురస్కారం లభించింది. 2007లో ఏజీయూ లోరెంజ్ అవార్డు లెక్చర్, 2010లో ఏఓజీఎస్ ఆక్స్‌ఫర్డ్ లెక్చర్, 2013లో జాతీయ భూవిజ్ఞాన పురస్కారం సహా పలు గౌరవాలు దక్కాయి. 2007లో సంక్లిష్ట భౌగోళిక నిర్మాణాల నమూనాల రూపకల్పనకు సంబంధించిన పరిశోధనకు అమెరికా పేటెంట్ కూడా పొందారు.తమ సంస్థ మాజీ డైరెక్టర్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని సీఎస్ఐఆర్–ఎన్‌జీఆర్ఐ హర్షం వ్యక్తం చేసింది. ఆయన పరిశోధనలు భూవిజ్ఞాన శాస్త్రవేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంది.

దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అరెస్ట్



వనస్థలిపురం. నవంబర్. 14.ప్రభాతవార్త. ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను వనస్థలిపురం పోలీసులు రిమాండుకు తరలించారు. వనస్థలిపురం ఏసీపి టీ. కరుణాకర్ రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హయత్ నగర్ కు చెందిన గురువవల్లి చంద్రశేఖర్. క్రేన్ ఆపరేటర్. హయత్ నగర్ మల్లికార్జున నగర్ సిరి గిడి ప్రకాష్ . క్రేన్ డ్రైవర్. వనస్థలి పురం ఆటోనగర్ కు చెందిన ఏటబోయిన అరవింద్. క్రేన్ హెల్పర్.. మహబూబ్ నగర్ కు చెందిన సంతోళ్ళ బాలకృష్ణ జెసిబి డ్రైవర్ .లు నలుగురు ఒక ముఠాగా ఏర్పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశం తో ఇళ్ల దొంగతనాలకు పాల్పడాలని నిర్ణయించుకున్నారు. దీపావళి పర్వదినాన వనస్థలిపురం గణేష్ టెంపుల్ సమీపంలోని వ్యాపారి వికాస్ కుమార్ అగర్వాల్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలసి సాయంత్రం పూజ చేసేందుకు ఆటోనగర్లోని దుకాణానికి వెళ్లారు. అనంత రం ఇంటికి వచ్చి చూడగా ప్రధాన డోర్ తాళం పగలగొట్టి ఉండడం. బీరువాలోని విలువైన బంగారు ఆభరణాలు. నగదు దొంగిలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం ఆటోనగర్ సమీపంలో అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళు తున్న వారిని అదుపులోకి విచారించగా చోరీ సంఘటన గుట్టురట్టయింది. వారి వద్ద నుండి నాలుగు బంగారు గాజులు మూడు బంగారు గొలుసులు ఏడు బంగారు ఉంగరాలు నాలుగు జతల బంగారు చెవి కమ్మలు రెండు ముక్కు పుడగలు మొత్తం 21 తులాల బంగారు ఆభరణాలు మరియు 15 గ్రాముల వజ్రాలు. మూడు జతల వజ్రాల చెవి కమ్మలు ఒక లాకెట్ మూ దు ముక్కుపుడగలు . వెండి నాణాలు 256 జతల వెండి పట్టీలు వెండి పూజా సామాగ్రి మొత్తం 54 తులాలు వెండి వస్తువులు తొమ్మిది లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి ఉపయోగించిన ఐదు సెల్ ఫోన్లు పల్సర్ బైక్ ను సీజ్ చేశారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ పి రవిబాబు. డి ఐ. రాజేష్ ఎస్ఐలు రవి, మల్లయ్య క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో ఘనంగా నెహ్రూ జయంతి



నెహ్రూ జయంతిలో రంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్‌లో శనివారం భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నెహ్రూ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నెహ్రూకు పుష్పాంజలితో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర జైహింద్‌కుమార్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర పన్నాల రాజేందర్‌రెడ్డి, బాలాపూర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు నీరుడు శ్రీరాములు, నాయకులు గిర్కటి కృష్ణంరాజుగౌడ్, టేకుల సుధాకర్‌రెడ్డి, తూళ్ళ నరహరిగౌడ్, టేకుల శశిధర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు



సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఎల్.బి.నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త: ఆర్కేపురంలోని భాష్యం స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, సీఈవో చైతన్య ఎల్బీనగర్ జోన్ జెడ్ఈఓ అంకమారావు, ప్రిన్సిపాల్ అప్పారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతోపాటు క్రీడలు ఇతర అంశాలపై దృష్టి సారించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠ్యాంశాలను ఎలా చదువుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం, జానపద, వెస్టన్ నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరింపజేశారు.

పార్కు స్థలానికి ఇబ్బంది లేకుండా గేటు ఏర్పాటు



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొత్తపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: పార్కు స్థలానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా గేటు ఏర్పాటుకు అధికారులు అంగీకారం తెలిపారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ పార్కు నుంచి కిమ్స్ హాస్పిటల్ గేటు ఏర్పాటు చేయడానికి స్థానిక వాకర్స్ వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా ఎమ్మెల్యే ఈ విషయం అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యేతో పాటు పలువురు ఇంజనీర్ అధికారులు పార్కు స్థలాన్ని పరిశీలించారు. గేటును పార్కు పక్కనే ఉన్న దేవాలయం ప్రక్కన ఏర్పాటు చేస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అలాగే పార్కులో వాకింగ్ ట్రాక్ కూడా పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, ఇంజనీరింగ్ అధికారులు విశ్వకుమార్, అనిత, భారతి, చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, త్రివేది, జయశ్రీ, విశ్వప్రేమ్, గట్టు శీను, రమణారెడ్డి, పాల్గొన్నారు.

శాంతినగర్‌లో రూ.1.98 కోట్లతో బాక్స్ డ్రైన్ పనులు : శ్రీకాంత్ యాదవ్



బాక్స్‌డ్రైన్ పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ తదితరులు

రామంతాపూర్, నవంబరు 14 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో రూ.1.98 కోట్ల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను శనివారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఏఈ శ్వేత తదితరులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని శ్రీకాంత్ యాదవ్ అధికారులకు సూచించారు. కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్‌లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి మురళీధర్, రామ నర్సయ్య, బుచ్చిరెడ్డి, సదానందం, రఘు, శ్రీకాంత్, బాలకిషన్, చిట్టిబాబు, జానయ్య, యాదగిరి, నాగమణి, సులోచన, అన్నపూర్ణతో పాటు కాంగ్రెస్ నాయకులు జంగయ్య, సత్యనారాయణ, స్వామి, జి.స్వామి, సచిన్, శంకర్, యోగి, గౌతమ్, మహేష్, రామ కృష్ణ,శివ,క్రాంతి, సంధ్యారాణి, శోభ, అంబిక పాల్గొన్నారు.

చిల్డ్రన్స్‌డేలో విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ



కొత్తపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: చిల్డ్రన్స్ డే సందర్భంగా చైతన్యపురి డివిజన్ ఇంద్రానగర్‌కాలనీలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగ నరసింహగుప్త చాక్లెట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలిసి సమస్యలు తెలుసుకొని మధ్యాహ్నం పోషక భోజనం గురించి, బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రామాలయంలోని బిఎల్ఓ సెంటర్‌కు వెళ్లి గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్క గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ఎస్‌సీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ రామారావు తదితరులు

ఉప్పల్, నవంబరు 14 ప్రభాతవార్త : బాలల దినోత్సవ సందర్భంగా చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిలుకానగర్‌లోని మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఎస్ఎస్‌సీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఫౌండేషన్ ట్రస్టీ పుష్పారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఆర్. రామారావు ముఖ్య అతిదిగా హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ పేద, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చైల్డ్ వికాస్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉచిత స్టడీ మెటీరియల్, ట్యూషన్లు, పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం, గ్రీన్ బోర్డుల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఫౌండేషన్ కృషి చేస్తోందని కొనియాడారు. గత ఎస్ఎస్‌సీ పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ తరఫున నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు సహకరిస్తున్న పుష్పారెడ్డి, హైదరాబాద్ మేనేజర్ రమేష్ దండు, ఫౌండేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేనేజర్ రమేష్ దండు, టీమ్ లీడర్లు ఎస్. మమత, ఎం. అలివేలు, నరేష్, లక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం



బాలల దినోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ డాక్టర్ జోసెఫ్ తదితరులు

ఉప్పల్, నవంబరు 14 ప్రభాతవార్త : భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శనివారం ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ డాక్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దజాయిలాండ్‌లోని సెయింట్ గాబ్రియేల్ పాఠశాలకు చెందిన రెవరెండ్ బ్రదర్ నికోలస్ ఫిరానంత్ ముఖ్య అతిదిగా ఆయన సమన్వయకర్త నటయా ఫోన్యడెట్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా సమన్వయకర్తలు మైదిజలి, సుష్మ, లక్ష్మి, బాలుర ప్రతినిధి మాస్టర్ సేహర్, బాలికల ప్రతినిధి కుమారి భావన పాల్గొన్నారు. తొలుత ప్రార్థన గీతం, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జోసెఫ్ మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకతను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు, పాఠశాల సహాయక సిబ్బంది విద్యార్థుల కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, వినోద భరిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిహిల్స్‌లో బిటి రీ-కార్పెటింగ్ పనులు ప్రారంభం



పనులు ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని ప్రశాంతిహిల్స్ డివిజన్ కిందకు వచ్చే నందిహిల్స్ ప్రధాన రహదారిలో రోడ్డు నెంబర్ 8 నుండి 21 వరకు రూ.55 లక్షల వ్యయంతో చేపట్టిన బిటి రీ–కార్పెటింగ్ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, స్థానిక నియోకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి హాజరై కాలనీవాసులతో భూమి పూజ చేయించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామిడి నర్సిరెడ్డి, జమాల్‌పూర్ సునీత బాలరాజ్, మట్ట సత్యనారాయణగౌడ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, నందిహిల్స్, విజ్ఞానపురి కాలనీవాసులతో పాటు మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జె.శ్రీనివాస్ నాయక్, తుమ్మల నిర్మలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంకెనగర్ ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్‌ల పంపిణి



బాలబాలికలకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేసిన జవహర్ బాలమంచ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రిషికేష్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డిలు

సరూర్‌నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ ప్రశాంతిహిల్స్ డివిజన్–58లోని మురళీకృష్ణా కళానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, చాక్లెట్ల పంపిణీ జరిగింది. దేశ ప్రప్రథమ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జవహర్ బాలమంచ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రిషికేష్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డిలు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించి బాలబాలికలకు ప్యాడ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవికాంత్‌గౌడ్, కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి, నాయకులు మట్ట సత్యనారాయణగౌడ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వరికుప్పల శివ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరావత్ స్వామి నాయక్, ఆలేటి నాని, లక్ష్మాచారి, మల్లికార్జున్ యాదవ్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నేతలు ముఖేష్ యాదవ్, శేఖర్, దేరంగుల వంశీ, నవీన్‌రెడ్డి, జగన్, చెర్రిలతో పాటు పాఠశాల హెడ్మాష్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.